

నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

PRGI NO: APTEL/26/A5450

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
Contact Number
9059328777

ఆంధ్రప్రదేశ్ (క్రిష్ణ) | మంగళవారం 14-07-2026 | సంపుటి: 01 | సంచిక : 10 | వెల: 2 రూ | పేజీలు :08 | సంపాదకులు: కట్ట హిమ పావని

Andhrapradesh(Krishna) | Tuesday, 14-07-2026 | Volume :01 | Issue: 10 | RS: 2 | Pages:08 | Editor : Katta HimaPavani

## ఇరాన్ రివెంజ్ లిస్టులో
# 13 మంది ప్రపంచ నేతలు

- ప్రతీకారం తప్పదు' అంటూ మోజ్తాబా ఖమేనీ తీవ్ర హెచ్చరిక
- రివెంజ్ లిస్ట్‌పై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చ
- ట్రంప్ భద్రతపై అమెరికా అప్రమత్తం
- హర్ముజ్ జలసంధి ఉద్రిక్తతలతో పెరిగిన ఆందోళన
- పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు
- ఇరాన్--అమెరికా తాజా పరిణామాలపై గల్ఫ్ దేశాల స్పందన
- ప్రతీకార వ్యాఖ్యలతో అంతర్జాతీయ వర్గాల్లో కలకలం

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహు తో సహా పలువురి పేర్లు**



న్యూఢిల్లీ:
మాజీ సుప్రీం లీడర్ దివంగత ఆయతుల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత అమెరికా, ఇజ్రాయెల్ నేతలపై ఇరాన్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. ఈ నేపథ్యంలోనే ఆయన కుమారుడు మోజ్తాబా ఖమేనీ ఈనెల మొదటి బహిరంగ ప్రసంగం చేస్తూ, 13 మంది ప్రపంచ నేతలతో కూడిన ఒక 'రివెంజ్' లిస్టును ప్రకటించారు. ఇరాన్ జాతీయ దినపత్రిక 'హమ్ షాహ్రీ' శనివారం రాత్రి ఈ జాబితాను ఆన్‌లైన్‌లో

-మిగతా 2లో



## హెర్ముజ్‌లో నౌకలపై 20% సుంకం..

- అమెరికా అధ్యక్షుడి ప్రకటన
- జలసంధి సంరక్షకురాలిగా అమెరికా వ్యవహరిస్తుంది
- ఇరాన్‌పై మళ్లీ దిగ్బంధనం
- అమెరికా జోక్యాన్ని అనుమతించబోమన్న ఇరాన్

వాషింగ్టన్,
హెర్ముజ్ జలసంధిని అమెరికా స్వాధీనం చేసుకుంటుందని ప్రకటించిన కొన్ని గంటలకే ఇరాన్‌పై దిగ్బంధనాన్ని తిరిగి విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. హెర్ముజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికా చూసుకుంటుందని, దాని గుండా వెళ్లే సరుకుపై 20 శాతం రుసుమును అమెరికా వసూలు చేస్తుందని కూడా ఆయన ప్రకటించారు. ఇరాన్ ఉన్నా లేకపోయినా హెర్ముజ్ జలసంధి తెరిచే ఉంది, తెరిచే ఉంటుంది. మేము ఇరాన్ దిగ్బంధనాన్ని పునరుద్ధరిస్తున్నాము. ఈ దిగ్బంధనం కేవలం ఇరాన్ నౌకలు లేదా వినియోగదారులను మాత్రమే అడ్డుకుంటుంది.
ఇతర దేశాలన్నీ ఈ జలసంధిని న్యాయబద్ధంగా, స్వేచ్ఛగా ఉపయోగించుకోవచ్చు అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ఇకపై హెర్ముజ్ సంరక్షకురాలిగా అమెరికా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ప్రపంచంలోని అత్యంత ఉద్రిక్తతలతో కూడిన ఈ ప్రాంతానికి భద్రత కల్పించే బాధ్యతను నిర్వహించడానికి అయ్యే ఖర్చులన్నింటికీ పరిహారంగా ఈ మార్గం గుండా రవాణా అయ్యే సరుకుపై 20% రుసుమును అమెరికా వసూలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ తక్షణమే ప్రారంభమవుతున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.
ఇరాన్ తిరస్కరణ

-మిగతా 2లో



## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

- రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థుల దరఖాస్తు
- 1,15,028 మంది పరీక్షకు హాజరు
- 50,544 మంది అర్హత సాధించిన అభ్యర్థులు
- శాతం 43.94 ఉత్తీర్ణత
- ఫలితాలు విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి
: తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2026 ఫలితాలను సోమవారం మధ్యాహ్నం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఆధారంగా ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు. ఈ ఫలితాల్లో అభ్యర్థుల మార్కులు, అర్హత తదితర వివరాలు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. జూన్ 16వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య మొత్తం పది సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయి. ఏడాది డీజీ టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 1,15,028 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 23,623 మంది ఇన్ సర్వీస్ టీచర్లు, 91,405 మంది ఇతర అభ్యర్థులు ఉన్నారు. మొత్తం పరీక్ష రాసిన వారిలో 50,544

-మిగతా 2లో

## మార్చి 31నాటికి పోలవరం
# సిద్ధం!

**అప్పటికల్లా తొలిదశ పూర్తిచేసి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం**

- 18న రాష్ట్రానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల
- మొదటి దశ పనులన్నిటికీ నిధులు కోరతాం
- రెండో దశ పనులకూ చాలా డబ్బు కావాలి
- ప్రాజెక్టును 37 సార్లు సందర్శించా..136 సార్లు వర్చువల్ రివ్యూ చేశా
- ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు అఖండ హారతి
- శ్రీశైలంలో నిల్వలుంటే సెప్టెంబరు 1న వెలిగొండ నుంచి నీటి విడుదల
- మూడేళ్లలో 36 ప్రాధాన్య ప్రాజెక్టులు పూర్తి
- 9 నెలల్లో కాటన్ బ్యారేజీకి 117 గేట్లు: సీఎం
- ధవళేశ్వరం, పోలవరం ప్రాజెక్టుల సందర్శన

2019 నాటికి పోలవరం పనులు 72 శాతం పూర్తి చేశాం. జగన్ ఐదేళ్ల హయాంలో కేవలం రెండు శాతం పనులే జరిగాయి. 2024లో కూటమి వచ్చాక ఈ రెండేళ్లలోనే 15 శాతం పనులు పూర్తి చేశాం.

2లో





## షాబాద్ నరహంతకుడు మృతి

- ఓ వెంచర్‌లో అతడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు
- డయల్ 100కు సమాచారం పోలీసుల ఎంట్రీ
- మృతుడిని రాజ్ కుమార్‌గా నిర్ధారించిన పోలీసులు
- మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్ గుర్తింపు
- నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్న పోలీసులు

హైదరాబాద్
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన షాబాద్ ఆరు హత్యల కేసులో నరహంతకుడు రాజ్ కుమార్ (29) మృతిచెందాడు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజరలోని ఓ వెంచర్‌లో అతడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని రాజ్ కుమార్‌గా నిర్ధారించారు. మృతదేహం

-మిగతా 2 లో

## పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్

- కీలక ప్రతిపాదన చేసిన యూరోపియన్ యూనియన్
- వయో పరిమితిని తీసుకొస్తున్నట్టు మీడియాకు వెల్లడి




2లో




# అట్టడుగున భారత్

- పర్యావరణ పనితీరు సూచీలో మళ్లీ నిరాశే
- ప్రపంచవ్యాప్తంగా 177 దేశాల్లో 176వ ర్యాంకు
- దక్షిణాసియాలోనూ చివరి స్థానమే : ఈపీఐ నివేదిక
- గాలి కాలుష్యం, బొగ్గుపై ఆధారపడటం, జీవవైవిధ్య బలహీనతలే ప్రధాన కారణాలు
- పర్యావరణ నిపుణులు

న్యూఢిల్లీ
ప్రపంచ దేశాల పర్యావరణ పనితీరును అంచనా వేసే ఎన్విరాన్‌మెంట్ పర్ఫామెన్స్ ఇండెక్స్ (ఈపీఐ)-2026లో భారత్ మరోసారి అట్టడుగు స్థానంలో నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 177 దేశాల్లో భారత్ 176వ ర్యాంకులో ఉంది. అంటే.. చివరి నుంచి రెండో స్థానం. భారత్‌కు ఈపీఐ స్కోరు 100లో 22.46 పాయింట్లు మాత్రమే లభించాయి. 74.79 పాయింట్లతో ఎస్టోనియా అగ్రస్థానంలో ఉంది. ఇక దక్షిణాసియా

-మిగతా 2 లో

## 'స్థానికం'లో
# సమన్వయం!



**రేపు కూటమి పార్టీల సమావేశం**

- సమన్వయ కమిటీల నియామకం
- నియోజకవర్గాల్లో విభేదాలపై చర్చ

అమరావతి,
స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలు సమాయత్తమవుతున్నాయి. అందులో భాగంగా బుధవారం (15న) కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నేతలు సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఈ భేటీ ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక ఎన్నికలను సమర్థంగా ఎదుర్కొనేందుకు కూటమి పార్టీల నడుమ ఎలాంటి విభేదాలూ తలెత్తకుండా

-మిగతా 2 లో

## ఏ ముఖం పెట్టుకుని
# పరామర్శిస్తారు?

- మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు
- పరామర్శల పేరుతో జగన్ దొంగ నాటకాలు
- విశాఖ పడవ ప్రమాద బాధితులకు 72 గంటల్లోనే రూ.10 లక్షల సాయం అందించిన ప్రభుత్వం
- వైసీపీ హయాంలో 63 మత్స్యకార కుటుంబాలను పట్టించుకోలేదు
- వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచి అందించిన కూటమి సర్కార్
- జవ్వలదిన్నెలో చిచ్చుపెట్టాలని చూస్తే ఊరుకోబోమని జగన్‌కు హెచ్చరిక
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి:
ఇదేక పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసి, నట్టేట ముంచి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పరామర్శల పేరుతో దొంగ నాటకాలు ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారుల కడుపు కొట్టి, వారి నోటికాడి కూడు లాక్కున్న జగన్ రెడ్డి.. ఇప్పుడు పెద్ద యోగ్యుడిలా పరామర్శల గ్రామాల బాట పట్టడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

-మిగతా 2లో

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

మొదటి తరువాయి

మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ఉత్తీర్ణత శాతం 43.94 శాతంగా నమోదైంది. కమ్యూనిటీ వారీగా చూస్తే రాజ అభ్యర్థులు 51.03 శాతం అర్హతతో అగ్రస్థానంలో నిలిచారు. అనంతరం డీజీ అభ్యర్థులు 40.36 శాతం, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 22.43 శాతం, జనరల్ కేటగిరీ అభ్యర్థులు 20.15 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి పరీక్షల్లో మహిళా అభ్యర్థులు పురుషుల కంటే మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. పేపర్-1 లో పరీక్ష రాసిన నలుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో ఇద్దరు అర్హత సాధించారు. పేపర్-2 (మ్యాథ్స్) విభాగంలో 32,555 మంది మహిళలు హాజరుకాగా 12,495 మంది అర్హత సాధించారు. అదే విభాగంలో 11,567 మంది పురుషులు హాజరుకాగా 5,488 మంది క్వాలిఫై అయ్యారు. ఆరుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో నలుగురు అర్హత సాధించడం విశేషం. అలాగే పేపర్-2 (సోషల్ స్టడీస్) విభాగంలో 23,008 మంది మహిళలు పరీక్ష రాయగా 5,009 మంది అర్హత సాధించారు. మహిళల ఉత్తీర్ణత శాతం అన్ని విభాగాల్లోనూ మెరుగ్గా ఉండటం గమనార్హం.

# హెర్మూజ్‌లో నౌకలపై 20% సుంకం..

మొదటి తరువాయి



ట్రంప్ ప్రతిపాదనకు ఇరాన్ నుంచి వెంటనే ప్రతిస్పందన వెలువడింది. హెర్మూజ్ జలసంధి నిర్వహణలో అమెరికా పాత్రను ఇరాన్‌కు చెందిన సంయుక్త సైనిక కమాండ్ తోసిపుచ్చింది. వ్యూహాత్మక జలమార్గంలో అమెరికా జోక్యాన్ని అనుమతించబోమని, ఇరాన్ అనుమతి లేకుండా జలసంధి గుండా ప్రయాణించడానికి అమెరికా దళాలు ప్రయత్నిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని సైనిక కమాండ్ హెచ్చరించింది. ఈ విషయంలో అమెరికాకు సహకరించవద్దని ప్రాంతీయ ప్రభుత్వాలను కూడా ఇరాన్ హెచ్చరించింది. అటువంటి సహకారాన్ని ఇరాన్‌పై యుద్ధంగా పరిగణిస్తామని తెలిపింది. ఘర్షణ విస్తృతమైతే అది ప్రాంతమంతటికీ విస్తరిస్తుందని, ఇందుకు అమెరికా, దాని మిత్రదేశాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొంది

# షాబాద్ నరహంతకుడు మృతి

మొదటి తరువాయి

పక్కన పాయిజన్ బాటిల్స్‌ను గుర్తించారు. నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది. కాగా.. ఓ బాలికను వేధించిన వ్యవహారంలో తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్ కుమార్ శుక్రవారం అర్ధరాత్రి ఉన్మాదిగా మారి నరమేధం సృష్టించాడు. తొలుత బాలిక తల్లి, నానమ్మలను కత్తిపోట్లతో కడతేర్చాడు. తర్వాత నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లి బాలికను గొంతుకోసి చంపేశాడు. అనంతరం ఇంటికెళ్లి భార్య, నిద్రిస్తున్న కన్న బిడ్డల గొంతుకోసి కర్కశంగా హతమార్చాడు. మొత్తం అర గంట వ్యవధిలో మూడు ప్రాంతాల్లో ముగ్గురు మహిళలు, ఓ బాలిక, ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్న పిల్లలను కిరాతకంగా అంతమొందించాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు 14 ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. హైదరాబాద్-బెంగళూరు హైవేలోని హోటళ్లు, లాడ్జిలు, దాబాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. నిందితుడి కుటుంబసభ్యులు, సన్నిహితులను ప్రశ్నించారు. ఈ క్రమంలో సోమవారం పెంజరలో రాజ్ కుమార్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు.

# ఏ ముఖం పెట్టుకుని పరామర్శిస్తారు?

విశాఖపట్నం సముద్ర తీరంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంపై ప్రభుత్వం తక్షణం స్పందించినదని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నేవీ, కోస్ట్ గార్డ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన మత్స్యకారుడు చిన్నా అందించిన సమాచారంతో 72 గంటల పాటు గాలించగా మిగతా ఆరుగురి ఆచూకీ లభించలేదన్నారు. కోస్ట్ గార్డ్, త్రి-మెన్ కమిటీ నివేదిక ఆధారంగా వారు మరణించినట్లు నిర్ధారించి, కేవలం 72 గంటల వ్యవధిలోనే బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించామని వివరించారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటనను కూడా జగన్ రాజకీయం చేస్తున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. "ప్రభుత్వం బాధితులకు కొండంత ధైర్యాన్నిస్తే.. మీరు శవ రాజకీయాలు చేయడానికి వెళ్తున్నారా?" అని ప్రశ్నించారు.

గతంలో హుద్‌హుద్ తుపాను సమయంలో 45 బోట్లు కాలి బాధితులే కోసం పలకరించని జగన్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఇదేక పాలనలో 63 మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేని దౌర్భాగ్య ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 63 కుటుంబాలకు రూ. 3.15 కోట్ల సాయం అందించి అందున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు అండగా నిలుస్తోందని రవీంద్ర వివరించారు. వేట నిషేధ భృతిని ఏకంగా రూ. 20,000కి పెంచి, రూ. 258 కోట్లకు పైగా నిధులను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారుల చెరువుల హక్కులను కాలరాసేందుకు జగన్ తెచ్చిన దుర్మార్గపు జీవో నెం. 217ను రద్దు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన ఘనత జగన్దే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గతంలో హుద్‌హుద్ తుపాను సమయంలో చంద్రబాబు దెబ్బతిన్న బోట్లకు రూ. 6 లక్షల చొప్పున సాయం అందించారని, వేలమంది అక్కా రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. మత్స్యకారుల రక్షణ కోసం 4,560 శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను ఉచితంగా అందించామని, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు.

జవ్వలదిన్నె వంటి చోట్ల కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇదేక పాలనలో మత్స్యకారులకు ఏం చేశారో దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. మత్స్యకారులకు ఏ మేలు జరిగినా అది తెలుగుదేశం, కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

ఈ సందేశాన్ని ఎవరికి పంపాలో చెబితే, నేను వెంటనే పంపిస్తాను.

# ఇరాన్ రివెంజ్ లిస్టులో 13 మంది ప్రపంచ నేతలు

మొదటి తరువాయి

ప్రచురించింది. ఈ రివెంజ్ లిస్ట్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది.

రివెంజ్ లిస్టులో ఉన్నది వీళ్లే

ఈ రివెంజ్ లిస్టులో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ముఖాలపై స్నైపర్ గన్ గురిపెట్టినట్లు చూపించారు. మిగిలిన 11 మంది నేతలు ఆరెంజ్ కలర్? టైలు ధరించి ఉన్నారు. ఆ 11 మందిలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, అమెరికా సెంట్రల్ కమాండ్ కమాండర్ బ్రాడ్ కూపర్, ఇజ్రాయెల్‌లో అమెరికా రాయబారి మైక్ హకబీ, ఇజ్రాయెల్ రక్షణ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ హెర్జీ హలేవీ, ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ ఉన్నారు.

మొజ్తాబా ఖమేనీ హెచ్చరిక

ఈ సందర్భంగా మొజ్తాబా ఖమేనీ మాట్లాడుతూ, "ప్రతీకారం అనేది మా దేశ సంకల్పం. ఇది కచ్చితంగా జరిగి తీరుతుంది. ఈ జాబితాలో ఉన్న నేరస్తులు తమ పరుపులపై ప్రశాంతంగా ప్రాణాలు వదలాలనే కోరికను మేము నెరవేర్చనియ్యం. వారిని ప్రశాంతంగా చావనివ్వం" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే తన తండ్రి మరణానికి కచ్చితంగా ఎవరు కారణమో మొజ్తాబా ఖమేనీ నేరుగా పేర్కొనలేదు. మరోవైపు 'హమ్ షాహ్రీ' పత్రిక ఆన్?లైన్?లో ప్రచురించిన గ్రాఫిక్ పిక్చర్స్ తెహ్రాన్ ప్రభుత్వం అధికారికంగా ఆమోదించినట్లు ఎలాంటి సంకే తాలు కనిపించలేదు. ఫిబ్రవరి 28న జరిగిన దాడిలో ఆయ తుల్లా అలీ ఖమేనీ మరణించారు. అదే దాడిలో మొజ్తాబా కూడా గాయపడ్డారని వార్తలు వచ్చాయి. ఇటీవల జరిగిన అలీ ఖమేనీ అంత్యక్రియల్లో కూడా మొజ్తాబా ఖమేనీ పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో మొజ్తాబా మొదటిసారి బహిరంగ ప్రసంగం చేసి, ఈ రివెంజ్ లిస్టును ప్రకటించడం గమనార్హం.

ట్రంప్ హత్యకు ఇరాన్ కుట్ర?

కాగా, ట్రంప్?ను హత్య చేసేందుకు ఇరాన్? ప్లాన్ చేస్తోందని ఇప్పటికే అమెరికా మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్ కూడా ఇదే విషయాన్ని అమెరికాకు అందించింది. ఈ నేపథ్యంలో ట్రంప్?కు పొంచి ఉన్న ముప్పుపై అమెరికా అధి కారులు నిఘా పెంచారు. ఈ భద్రతా కారణాల వల్లే తుర్కియే లో జరిగిన నాటో సదస్సు నుంచి తిరిగి వచ్చేటప్పుడు, ట్రంప్ విమానాన్ని మార్చి పాత విమానంలో ప్రయాణించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ, "ఇరాన్ అమెరికా అధ్యక్షుడిని అయన నన్ను అంతం చేయాలని చూస్తున్నారు. నేను వారి హిట్ లిస్టులో ఉన్నాను" అని ఎయిర్?ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

# మార్చి 31నాటికి పోలవరం సిద్ధం!

**అమరావతి/అమలాపురం/ఆత్రేయపురం/రాజమహేంద్రవరం, జూలై 13**

రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు తొలిదశ పనులన్నీ వచ్చే మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆపై గోదావరి నదికి వరద వచ్చిన వెంటనే ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. ఈ నెల 18వ తేదీన రాష్ట్రానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వస్తున్నారని.. పోలవరం తొలిదశలో కేంద్రం నుంచి రావలసిన నిధులు మంజూరు చేయాలని కోరతామని చెప్పారు. సోమవారం ఆయన పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అంతకుముందు మధ్యాహ్నం 12.15 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండల పరిధిలోని ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్దకు వెళ్లారు. రూ.153 కోట్ల వ్యయంతో చేపట్టిన 117 కొత్త గేట్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. అక్క డ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు.

ఆ తర్వాత పిచ్చుకలంకలో రైతులతో ఏర్పాటుచేసిన భారీ సభలో ప్రసంగించారు. తర్వాత పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో వర ద ప్రవాహాన్ని హెలికాప్టర్లో తిలకించారు. అనంతరం క్షేత్ర స్థాయికి వెళ్లి ఎర్త్ కమ్ రాక్ ఫిల్(ఈసీఆర్ఎఫ్) డ్యాం గ్యాప్-2, గ్యాప్-1, జలవిద్యుత్కేంద్రం, ట్విన్ టన్నెళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల తో, జిల్లా కలెక్టర్లతోనూ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ఇప్పటికి 37 సార్లు పోలవరం ప్రాజెక్టు ను సందర్శించానని.. 136 సార్లు వర్చువల్‌గా సమీక్షించానని



గుర్తుచేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**ఆ వెంటనే రెండో దశ పనులు..**

2019లో టీడీపీ గెలిచి ఉంటే 2021 నాటికి పోలవ రం పూర్తయ్యేది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పనుల ను మరింత వేగవంతం చేసి ప్రస్తుతం 89 శాతం పురోగతి సాధించాం. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి పోలవరం తొలిదశ పనులు పూర్తయిన వెంట నే.. రెండో దశ పనులు ప్రారంభిస్తాం. అధిక నిధులు వ్యయం చేయాల్సి ఉన్నందున.. రానున్న మూడేళ్లలో రెండో దశ పనులు పూర్తి చేయడం కష్టమే. శ్రీశైలం జలాశయంలోకి కృష్ణా జలాలు వచ్చి నీటి నిల్వలు చేరితే.. సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేస్తాం. ప్రాజెక్టు టన్నెల్ పనులు పూర్తికాకుండా.. ఎన్నికలకు ముందు హడావుడిగా వెలిగొండను జాతికి అంకితం ఇస్తున్నట్లు ప్రకటించి నాటి సీఎం జగన్ ప్రజలను మోసం చేశారు. మేం వచ్చాక నిర్వాసితులకు క్రమం తప్పకుండా భూసేకరణ నష్టపరిహారం చెల్లిస్తున్నాం. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవానికి ఒక రోజు ముందు.. అనకాపల్లిలో గోదావరి జలాలకు అఖండ హారతి ఇస్తా(అంటే పోలవరం ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేస్తారు). అనకాపల్లి తర్వాతి ప్రాంతాలకు వచ్చే ఏడాది నీరిస్తాం. పారిశ్రామిక వినియోగానికి కూడా అందిస్తాం. విశాఖ వరకు గోదావరి జలాలను తరలించి.. ఉత్తరాంధ్రలోని వంశధార నదికి అనుసంధానం చేస్తాం. రాష్ట్రంలోని 36 ప్రాధాన్య ప్రాజెక్టులనూ మూడేళ్లలో పూర్తి చేస్తాం. గోదావరి డెల్టాకు శాశ్వత రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ధవళేశ్వరం బ్యారేజ్‌కు కొత్త గేట్లు బిగిస్తున్నాం. పుష్కరాల నాటికి 117 గేట్లూ మారుస్తాం.

**జగన్ పోలవరానికి నష్టం చేశాడు..**

2019లో జగన్ అధికారంలోకి వచ్చి పోలవరం ప్రాజెక్టుకు తీరని నష్టం చేశాడు. డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా గుర్తించలేదు. దీంతో నేను నిద్రలేని రాత్రులు గడిపాను. మళ్లీ నేనొచ్చాక రూ.990 కోట్లు వ్యయం చేసి కొత్త వాల్‌ను ఈ ఏడాది ఏప్రిల్ 2నాటికి పూర్తి చేశాం. ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు వేగంగా పూర్తవుతున్నాయి. పోలవరం ఎడమ కాలువ రక్షణ పనుల కోసం రూ.200 కోట్లు వ్యయం చేస్తాం. ప్రాజెక్టు సమీపంలో ఐకానిక్ బ్రిడ్జ్, స్పిల్‌వే డిజైన్లపై మంగళవారం అమరావతిలో సమీక్ష నిర్వహిస్తాం. నిర్వాసితులకు న్యాయం చేస్తాం. అనుకున్న సమయానికి పోలవరం పూర్తయితే ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నీటి సమస్య శాశ్వతంగా తగ్గుతుంది. జగన్ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను, వాటి నిర్వహణను పట్టించుకోలే దు. గేట్లు కొట్టుకుపోయినా కన్నెత్తి చూడలేదు. గ్రీజు పెట్టేందుకు కూడా నిధులివ్వలేదు. తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తంగా కొత్త గేట్లు బిగించాం. గత రెండేళ్లలో సాగునీటి రంగంపై రూ.24 వేల కోట్లు ఖర్చుచేశాం.

# అట్టడుగున భారత్

మొదటి తరువాయి

దేశాల్లో కూడా భారత్ ఎనిమిదో స్థానంలో (ఇదే అట్టడుగు ర్యాంకు) ఉండటం ఆందోళన కలిగిస్తోంది. యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు ప్రతి రెండేండ్లకోసారి విడుదల చేసే ఈ సూచీ.. పర్యావరణ ఆరోగ్యం, జీవావరణ వ్యవస్థల పరిరక్షణ, వాతావరణ మార్పుల నియంత్రణ వంటి అంశాలపై దేశాల పనితీరును విశ్లేషిస్తుంది. ఈ ఏడాది 47 సూచికలను, 12 ప్రధాన విభాగాలను ఆధారంగా చేసుకొని ఈ ర్యాంకింగ్‌ను రూపొందించారు.

మూడు కీలక రంగాల్లోనూ వెనుకబాటు

భారత్ పర్యావరణ ఆరోగ్యం విభాగంలో 174వ ర్యాంకు పొందింది. జీవావరణ వ్యవస్థల పరిరక్షణ (ఎకోసిస్టమ్ వైటాలిటీ)లో 171వ స్థానం, వాతావరణ మార్పుల నియంత్రణ (క్లైమేట్ చేంజ్ మిటిగేషన్)లో 130వ స్థానంలో నిలిచింది. నివేదిక ప్రకారం భారత్‌లో సూక్ష్మ ధూళి కణాలు, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి కాలుష్య కారకాలతో ఆరోగ్య నష్టం గణనీయంగా కొనసాగుతోంది. సముద్ర జీవ వైవిధ్య పరిరక్షణ, సముద్ర సంరక్షిత ప్రాంతాల నిర్వహణలోనూ పనితీరు అత్యంత బలహీనంగా ఉంది.

వేగంగా పెరుగుతున్న కర్బన ఉద్గారాలు

భారత్‌లో తలసరి కర్బన ఉద్గారాలు ప్రపంచంలోని అనేక దేశాలతో పోలిస్తే తక్కువగానే ఉన్నప్పటికీ.. వేగంగా పెరుగుతున్నాయని నివేదిక పేర్కొంది. కోట్లాది మంది ప్రజలకు విద్యుత్, ఆధునిక ఇంధన సౌకర్యాలు అందుతున్నప్పటికీ.. దాని పర్యవసానంగా నగరాల్లో తీవ్ర వాయు కాలుష్యం, గ్రీన్‌హౌజ్ వాయువుల ఉద్గారాలు పెరుగుతున్నాయని ఈపీఐ తేల్చింది. అయితే బొగ్గు ఆధారిత ఉత్పత్తిపై అధికంగా ఆధారపడటం, జీవవైవిధ్య పరిరక్షణకు తగిన చర్యలు లేకపోవడం, వాయు కాలుష్య నియంత్రణలో పరిమిత ఫలితాలే భారత్ ర్యాంకు దిగజారడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని పర్యావరణ నిపుణులు చెప్తున్నారు.

యూరప్ దేశాలవే అగ్రస్థానాలు

ఈసారి కూడా యూరప్ దేశాలే తొలి ఐదు స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఎస్టోనియా మొదటి స్థానంలో నిలవగా.. లక్సెంబర్గ్, యునైటెడ్ కింగ్‌డమ్, ఫిన్లాండ్, నెదర్లాండ్స్ వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక లావోస్ 21.78 పాయింట్లతో చివరి (177వ) స్థానంలో నిలిచింది.

# 'స్థానికం'లో సమన్వయం!

మొదటి తరువాయి

చూడడానికి ఏమేం చర్యలు తీసుకోవాలి.. జిల్లా మొదలు గ్రామ స్థాయి వరకు సమన్వయ కమిటీల ఏర్పాటు, వాటి విధివిధానాలపై చర్చించనున్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు.. జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్.. బీజేపీ తరఫున రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ పాల్గొంటారు.



# పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్

**-కీలక ప్రతిపాదన చేసిన యూరోపియన్ యూనియన్**
**-వయో పరిమితిని తీసుకొస్తున్నట్టు మీడియాకు వెల్లడి**

**లండన్**

పిల్లలపై సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించేందుకు అనేక దేశాలు చర్యలు తీసకుంటున్నాయి. ఇప్పటికే ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ లాంటి దేశాలు వయో పరిమితిని తీసుకొచ్చాయి. ఈ క్రమంలోనే యూరోపియన్ యూనియన్ కీలక ప్రతిపాదన చేసింది. పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలని, వయసు పరిమితిని తీసుకువస్తున్నట్టు తెలిపింది. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా దేర్ లెయెన్ మీడియాతో మాట్లాడుతూ.. 'మా పిల్లలను నిజమైన ప్రపంచంలో పెరిగేలా ప్రోత్సహిస్తాం.




ఆన్‌లైన్ ప్రపంచంలో కాదు. సోషల్ మీడియా ఆటబొమ్మ కాదు. పిల్లలను ఆడుకునేలా, తప్పులు చేసేలా, స్నేహాన్ని పెంచుకునేలా, ప్రవర్తనను నేర్చుకునేలా, వాళ్ల గుర్తింపును పెంచుకునేలా ప్రోత్సహిస్తాం. యూరప్ దేశాల్లో సోషల్ మీడియాను వాడాలంటే వయో పరిమితి ఉండేలా నిబంధన తీసుకొస్తున్నాం' అని ఆమె చెప్పారు.

మానసిక స్థితిని పెంచుతాం..

ఉర్సులా మాట్లాడుతూ.. ప్రస్తుతం సోషల్ మీడియాను వాడుతున్న పిల్లలు మానసికంగా సరైన స్థితిలో ఉండట్లేదని తెలిపారు. రాబోయే తరాన్ని మానసికంగా సరైన స్థితిలో ఉంచేలా చూసేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. సోషల్ మీడియా యాప్స్‌ను తీసుకొస్తున్న టెక్ కంపెనీలు పిల్లల విషయంలో బాధ్యతాయుతంగా ఉండాలని, అన్ని విధాలుగా సహకరించాలని ఆమె కోరారు. యూరప్ దేశాల్లో ఈ నిబంధన అమలు చేస్తే మిగిలిన దేశాలు కూడా అటువైపు అడుగులు వేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## జొన్నలు కొనుగోలు చేయాలంటూ
# కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా..

### -కలెక్టర్‌తో వాగ్వాదం



**నంద్యాల ప్రతినిధి, జూలై 13 (నేటి దర్శిని)**
జొన్నలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం రైతులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జొన్నల కొనుగోలు విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు జిల్లా కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. గడివేముల మండలంలోని బిలకలగూడూరు, పెసరవాయి గ్రామాలతో పాటు జిల్లాలోని పలు మండలాలకు చెందిన రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. సివిల్ సప్లై అధికారులు కొనుగోలుకు అనుమతి వచ్చిందని చెబుతుంటే, కలెక్టర్ కార్యాలయం నుంచి మాత్రం అనుమతి రాలేదని చెబుతున్నారని, అసలు ఎవరి మాట నమ్మాలని రైతులు ప్రశ్నించారు.రెండు నెలలుగా మిగిలిపోయిన జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిరంతరం విజ్ఞప్తి చేస్తున్నామని, గతంలో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.జొన్నలు కొనుగోలు చేయకపోతే తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని, పండించిన పంట అమ్ముడుపోక నిల్వ ఉండగా, మరోవైపు ఖరీఫ్‌లో వేసిన పంటలు వర్షాభావంతో ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆత్మహత్యలు తప్పవని హెచ్చరిస్తూ కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ, జిల్లాలోని సివిల్ సప్లై అధికారులు కొనుగోలుకు అనుమతి వచ్చిందని, లారీలు కూడా పంపిస్తామని చెబుతున్నారని, మరోవైపు కలెక్టర్ కార్యాలయం నుంచి అనుమతి లేదని చెప్పడం గందరగోళానికి దారితీస్తోందన్నారు. రైతులు ఎవరి మాట నమ్మాలని ప్రశ్నించారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుంచి జొన్నల కొనుగోలుకు అనుమతి మంజూరైనట్లు తాజాగా సమాచారం అందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని నేడు లేదా రేపటి నుంచి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముందుగా గడివేముల మండల రైతులకు ప్రాధాన్యం ఇచ్చి కొనుగోళ్లు చేపడతామని, సంబంధిత అధికారుల ద్వారా రైతులందరికీ సమాచారం అందజేస్తామని తెలిపారు.ఈ ధర్నాలో బిలకలగూడూరు, పెసరవాయి గ్రామాల రైతులు, గ్రామ పెద్దలు రఫీ, రామపుల్లారెడ్డి, రైతు సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో శాకంభరీ ఉత్సవాలకు సన్నాహాలు..

### ఈనెల 29న అమ్మవారికి వైభవంగా ఉత్సవాలు



**నంద్యాల ప్రతినిధి జూలై 13 (నేటి దర్శిని)**
ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఈనెల 29న శ్రీ భ్రమరాంబ అమ్మవారికి నిర్వహించనున్న శాకంభరీ ఉత్సవాల ఏర్పాట్లపై సోమవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేదపండితులు, స్థానాచార్యులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి, వివిధ శాఖల అధిపతులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ, లోకకల్యాణం కోసం నిర్వహించే ఈ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాలని, అన్ని కైంకర్యాలు శాస్త్రోక్తంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని వైదిక సిబ్బందికి సూచించారు.అమ్మవారి అలంకరణకు అవసరమైన వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను సమృద్ధిగా సిద్ధం చేయాలని ఉద్యానవన శాఖను ఆదేశించారు. ఈ విషయంలో వైదిక కమిటీ సూచనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. కనీసం 40 రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లతో శాకంభరీ అలంకరణ చేపట్టాలని సూచించారు. భక్తులు సులభంగా దర్శించుకునేలా ఈసారి అమ్మవారి ఉత్సవమూర్తిని అక్కమహాదేవి అలంకార మండపంలో వేంచేపు చేయాలని, మండపాన్ని కూడా ఆకుకూరలు, కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించాలని ఆదేశించారు.భ్రమరాంబ అమ్మవారితో పాటు ఆలయ ప్రాంగణంలోని రాజరాజేశ్వరి అమ్మవారు, గ్రామదేవత అంకాళమ్మకు కూడా శాకంభరీ అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించాలని తెలిపారు. ఆలయ ప్రాంగణం, ప్రధాన ద్వారాలను ఆకుకూరలు, కూరగాయలతో శోభాయమానంగా అలంకరించాలని సూచించారు. ఉత్సవం సందర్భంగా భక్తులకు అన్ని రకాల కూరగాయలతో తయారుచేసిన కదంబ ప్రసాదాన్ని పంపిణీ చేయాలని, భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం, క్యూ లైన్ల నిర్వహణకు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈనెల 29న నిర్వహించే శాకంభరీ ఉత్సవం రోజున అమ్మవారి ఆర్జిత కుంకుమార్చనలను పూర్తిగా నిలిపివేయాలని ఆలయ, ఐటీ విభాగాలకు సూచించారు.అలాగే గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో నిర్వహించే దక్షిణామూర్తి పూజ, వ్యాస పూజ ఏర్పాట్లపై కూడా సమావేశంలో చర్చించారు.

# మూడేళ్లుగా పెండింగ్‌లో భూమి పట్టాలు..

### -రైతులకు వెంటనే న్యాయం చేయాలి
### -ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి



**శ్రీ సత్య సాయి , జూలై 13 (నేటి దర్శిని)**
శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నంబులపూలకుంట మండలం, మద్రికొమ్మదిన్నె పంచాయతీ పరిధిలోని జౌకల గ్రామ రైతుల భూమి పట్టాల సమస్యను వెంటనే పరిష్కరించాలని బీజేపీ సీనియర్ నాయకుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. జౌకల గ్రామ రైతులు తనను కలిసి తమ సమస్యను వివరించారని ఆయన తెలిపారు. 2023లో జిల్లా యంత్రాంగం భూముల సర్వే నిర్వహించి భూ హక్కులను గుర్తించినప్పటికీ, ఇప్పటి వరకు పట్టాలు మంజూరు చేయకపోవడం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. మూడు సంవత్సరాలుగా అధికారులు రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పడం సమంజసం కాదని, ఇది రైతుల హక్కులను నిర్లక్ష్యం చేసినట్లేనని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న భూమి పట్టాలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే మంజూరు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగే వరకు వారి తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. రైతుల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, రైతుకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. రైతు హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

## సర్ ప్రక్రియకు మూడు
# నెలల గడువు పెంచాలి..

### -కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా



**నంద్యాల, జూలై 13 (నేటి దర్శిని)**
రాష్ట్రంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలకు సరైన అవగాహన కల్పించకుండా ఈ నెల 14తో గడువు ముగిస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమని సీపీఐ నాయకులు ఆరోపించారు. ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఎస్ఐఆర్ ప్రక్రియను మరో మూడు నెలలు పొడిగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నంద్యాల కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఈ నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జి. నాగరాముడు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, జిల్లా సమితి సభ్యుడు డి. శ్రీనివాసులు, పట్టణ సహాయ కార్యదర్శి భూమిని శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్‌వోలకు తగిన అవగాహన కల్పించలేదని ఆరోపించారు. గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజలకు పూర్తి సమాచారం అందించాల్సి ఉండగా, అలాంటి కార్యక్రమాలు ఎక్కడా నిర్వహించకుండా గడువు ముగుస్తోందని ప్రకటించడం దుర్మార్గమని విమర్శించారు. ఎన్నికల అధికారులు స్పందించి ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియకు అదనపు గడువు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చనిపోయిన వారి పేర్లు, విదేశాల్లో శాశ్వతంగా నివసిస్తున్న వారి ఓట్లను తొలగించడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఎస్ఐఆర్ పేరుతో అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్న నిజమైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు.జిల్లా వ్యాప్తంగా 100 శాతం దరఖాస్తు ఫారాలు పంపిణీ చేశామని ఎన్నికల అధికారులు చెబుతున్నది వాస్తవానికి విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘంతో సంప్రదించి ఎస్ఐఆర్ ప్రక్రియకు గడువు పొడిగించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## (సర్) ప్రోగ్రాం గడువు పొడిగించాలని బిఎస్పీ నేతలు వినతి



**గుత్తి (గుంతకల్లు), జూలై 13 (నేటి దర్శిని)**
జాతీయ సమగ్ర ఓటర్ల సవరణ (సర్) కార్యక్రమాన్ని ప్రభుత్వం పొడిగించాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ (బి ఎస్ పి) ఆధ్వర్యంలో సోమవారం గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మండల తహశీల్దార్ పుణ్యవతికి ఆ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరుగుతోంది కాబట్టి అర్హులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు విజయ్, గుత్తి మండల కార్యదర్శి ఎన్. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ఆరోగ్యంపై రాజకీయాలు సరికావు

### -మాదాసు నరసింహ




**చిట్వేల్, జూలై 13 (నేటి దర్శిని)**
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను చిట్వేల్ మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ తీవ్రంగా ఖండించారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తిపై రాజకీయ విమర్శలు చేయడం బాధ్యతాయుత రాజకీయాలకు విరుద్ధమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఒక తల్లికి అనారోగ్యం వచ్చినా, ఆసుపత్రికి వెళ్లినా దానిని కూడా రాజకీయాలకు ముడిపెట్టడం ఎంతవరకు సమంజసం? కుటుంబ సభ్యుల ఆరోగ్యం వంటి మానవీయ అంశాలను రాజకీయ విమర్శలకు వాడుకోవడం ప్రజలు అసహ్యించుకుంటున్నారు" అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రతిపక్షం వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ అంశాలపై వ్యాఖ్యలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మాదాసు నరసింహ ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల సానుభూతిని కోల్పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత విమర్శలను పక్కనబెట్టి ప్రజా సమస్యలపై చర్చించే రాజకీయ సంస్కృతిని అలవరచుకోవాలని ఆయన సూచించారు.

# అనుమతులు లేకుంటే వాహనాల సీజ్

### - ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమ రవాణాపై సీఐ డి. శ్రీనివాసులు హెచ్చరిక





**చిట్వేల్, జూలై 13 (నేటి దర్శిని)**
ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, గ్రావెల్, మట్టి తవ్వకం లేదా రవాణా చేపడితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోడూరు రూరల్ సర్కిల్ సీఐ డి. శ్రీనివాసులు హెచ్చరించారు. పుల్లంపేటలోని కోడూరు రూరల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ట్రాక్టర్, జేసీబీ యజమానులు, డ్రైవర్లతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్కిల్ పరిధిలోని పుల్లంపేట, చిట్వేలు, ఓబులవారిపల్లి, పెనగలూరు మండలాల్లో అక్రమ ఇసుక, గ్రావెల్, మట్టి రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమతులు, రవాణా పత్రాలు లేకుండా పట్టుబడే వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తరలించాలంటే సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ట్రాక్టర్ యజమానులు తమ వాహనాలను అక్రమ రవాణాకు అద్దెకు ఇవ్వొద్దని, డ్రైవర్లు పత్రాలు పరిశీలించిన తర్వాతే రవాణా చేపట్టాలని సూచించారు. అక్రమ మైనింగ్, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. సమావేశంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ట్రాక్టర్, జేసీబీ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఆశికా రంగనాథ్ గ్లామర్ షో..

# వారణాసి'లో చిన్ననాటి మహేష్‌గా అభయ్ రామ్ ..

### రాజమౌళి సినిమాపై వైరల్ అవుతున్న కొత్త టాక్!




టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ అడ్వెంచర్ డ్రామా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తరచూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా మరో ఆసక్తికర ప్రచారం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజా టాక్ ప్రకారం, జూనియర్ ఎన్టీఆర్ కుమారుడు అభయ్ రామ్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారనే వార్త వైరల్ అవుతోంది. అంతేకాదు, సినిమాలో మహేష్ బాబు చిన్ననాటి పాత్రను అభయ్ రామ్ పోషించనున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, సినిమాలో చిన్న మహేష్ పాత్ర కథలో ఎంతో కీలకంగా ఉంటుందట. ఆ పాత్రకు కావాల్సిన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని రాజమౌళి ప్రత్యేకంగా అభయ్ రామ్‌ను ఎంపిక చేయాలని భావించారనే ప్రచారం జరుగుతోంది. రాజమౌళి, ఎన్టీఆర్ మధ్య ఉన్న సన్నిహిత అనుబంధం కారణంగా ఈ ప్రతిపాదనకు ఎన్టీఆర్ కూడా వెంటనే అంగీకరించారనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. రాజమౌళి తన సినిమాలకు సంబంధించిన వివరాలను పూర్తి గోప్యంగా ఉంచడం తెలిసిందే. ముఖ్యంగా 'వారణాసి' వంటి భారీ ప్రాజెక్ట్ విషయంలో ఒక్కో అప్డేట్‌ను కూడా సరైన సమయం వచ్చిన తర్వాతే వెల్లడించే అవకాశం ఉంది.చీవషం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నందమూరి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ నటనతో ప్రేక్షకులను అలరిస్తుండగా, ఇప్పుడు ఆయన కుమారుడు కూడా వెండితెరపై కనిపిస్తే చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, మహేష్ బాబు చిన్ననాటి పాత్రలో అభయ్ రామ్ కనిపిస్తే అది సినిమా హైలైట్‌గా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక కొందరు అభిమానులు మరో ఆసక్తికర పోలికను కూడా తెరపైకి తీసుకొస్తున్నారు. గతంలో మహేష్ బాబు కుమారుడు గౌతమ్ కృష్ణ వెండితెరకు పరిచయమైన సందర్భాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు అభయ్ రామ్‌ను రాజమౌళి పరిచయం చేస్తే అది నందమూరి అభిమానులకు ప్రత్యేక క్షణంగా నిలుస్తుందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.

# ఆ సమస్యలతో బాధపడుతున్నా..

### అందుకే ఇలా కనిపిస్తున్నా.. ఓపెన్‌గా చెప్పేసిన జబర్దస్త్ యాంకర్

జబర్దస్త్ యాంకర్ రష్మీ గౌతమ్ క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ప్రస్తుతం తెలుగు బుల్లితెర పై ఉన్న టాప్ మోస్ట్ యాంకర్లలో ఆమె కూడా ఒకరు. జబర్దస్త్ తో పాటు శ్రీదేవీ డ్రామా కంపెనీ, ఢీ వంటి టీవీ షోలకు యాంకర్ గా వ్యవహరిస్తోంది రష్మీ. ఇక అప్పుడప్పుడు సినిమాల్లోనూ మెరుస్తూ ఫ్యాన్స్ ను ఖుషి చేస్తోంది. కాగా ఇప్పుడు రష్మీ మరో రియాలిటీ షోకు హోస్ట్ గా వ్యవహరిస్తోంది. ఆహా ఓటీటీలో టాప్ తెలుగు ఇన్ ఫ్లుయెన్సర్ పేరుతో ట్యాలెంట్ హంట్ షో ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ షోకు మంచు లక్ష్మీ, వైవా హర్షతో పాటు రష్మీ కూడా జ్యూరీగా వ్యవహరిస్తోంది. తాజాగా ఈ షో ప్రమోషన్స్ లో పాల్గొన్న రష్మీ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా తన శరీరాకృతిపై వచ్చిన కామెంట్స్ పై ఓపెన్ గా మాట్లాడింది. ఈ ఈవెంట్ లో భాగంగా యాంకర్.. 'మీరు ఈ మధ్యకాలంలో కాస్త బొద్దుగా, లావుగా కనిపిస్తున్నారు' అని అడగ్గా రష్మీ ఇలా ఆన్సర్ ఇచ్చింది. 'నిజం చెప్పాలంటే నాకు ఇలా కనిపించడం అస్సలు ఇష్టం ఉండడం లేదు. కెమెరా ముందు కనిపించే లుక్ వాస్తవానికి భిన్నంగా ఉంటుంది. కెమెరాల వల్ల కూడా కొంతమంది రియల్ కంటే ఇంకా లావుగా కనిపిస్తారు. అయితే నేను ఇలా కనిపించడానికి ప్రధాన కారణం నాకున్న కొన్ని ఆరోగ్య సమస్యలు. ఆ సమస్యల ప్రభావం వల్లే నా శరీరంలో మార్పులు వచ్చాయి. అందుకే ఇప్పుడు కాస్త బొద్దుగా కనిపిస్తున్నాను. అయితే ఈ పరిస్థితి కూడా శాశ్వతం కాదు. ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తిగా దృష్టి సారించాను. ఆరోగ్య సమస్యల నుంచి కోలుకున్న తర్వాత మళ్లీ ఫిట్‌గా, స్లిమ్‌గా కనిపించేందుకు ప్రయత్నిస్తాను. గత 20 ఏళ్లుగా ఈ సినిమా ఇండస్ట్రీలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. విజయాలు, అపజయాలు రెండింటిని ఫేస్ చేశారు. అయినప్పటికీ ప్రతి అనుభవం నాకు కొత్త పాఠం నేర్పింది. అందుకే జీవితంలో ఎలాంటి కఠిన పరిస్థితులు వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవడం అలవాటు అయింది' అని చెప్పుకొచ్చింది రష్మీ. ప్రస్తుతం ఈ జబర్దస్త్ యాంకర్ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



# కొరియన్ కనకరాజు' టీజర్ రిలీజ్..

### రాయలసీమ మాస్, కొరియన్ స్వాగ్‌తో అదరగొట్టిన వరుణ్ తేజ్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న వినూత్న హారర్ కామెడీ చిత్రం కొరియన్ కనకరాజుపై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా సినిమా టీజర్‌ను విడుదల చేసింది. వినోదం, హారర్, యాక్షన్, కామెడీ అంశాలతో నిండిన ఈ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ టీజర్‌ను రెబల్ స్టార్ ప్రభాస్ విడుదల చేయడం విశేషం. విడుదలైన కొద్ది సేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసిందిటీజర్ ప్రారంభంలో వరుణ్ తేజ్ తన రాయలసీమ గ్రామాన్ని పరిచయం చేసే సన్నివేశాలు కనిపిస్తాయి. అయితే ఆ విజువల్స్‌తో పాటు బ్యాక్‌డ్రాప్‌లో కొరియాకు సంబంధించిన దృశ్యాలు కనిపించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. రాయలసీమ నేపథ్యంలో ప్రారంభమయ్యే కథ ఎలా కొరియాతో అనుసంధానమవుతుందనే అంశాన్ని దర్శకుడు ఆసక్తికరంగా దాచిపెట్టారు. ఈ చిత్రంలో కనకరాజు పాత్రలో వరుణ్ తేజ్ పక్కా రాయలసీమ యువకుడిగా కనిపిస్తారు. ఆయనకు స్నేహితుడిగా నటుడు సత్య తనదైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఇద్దరి మధ్య వచ్చే సంభాషణలు నవ్వులు పంచేలా ఉండనున్నట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. అదే సమయంలో వరుణ్ తేజ్ మరో గెటప్‌లో కొరియన్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. స్టైలిష్ మేకోవర్, బాడీ లాంగ్వేజ్, స్వాగ్‌తో పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించిన వరుణ్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. టీజర్‌లో వరుణ్ తేజ్ పాత్రకు దెయ్యం పట్టిన తర్వాత జరిగే పరిణామాలను హాస్యభరితంగా చూపించారు. హారర్, కామెడీ కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వరుణ్ తేజ్ రెండు విభిన్నమైన షేడ్స్‌లో చూపించిన నటన, కామెడీ టైమింగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. సంగీత దర్శకుడు ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు మరింత బలం చేకూర్చింది. హారర్ సన్నివేశాల్లో ఉత్కంఠను, కామెడీ సన్నివేశాల్లో వినోదాన్ని సమానంగా ఎలివేట్ చేస్తూ థమన్ తన మార్క్‌ను మరోసారి చూపించారు. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ నిర్మాణ విలువలతో సినిమాను రూపొందిస్తోంది. క్రాస్-కల్చరల్ హారర్ కామెడీ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనున్నట్లు టీజర్ ద్వారా అర్థమవుతుంది.

# ముఖ్యమంత్రి లక్ష్మీప్రణతిగా..



సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ యామినీ ఈఆర్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్న చిత్రం 'క్వీన్'. సామాజికాంశాలతో ముడిపడ్డ ఈ లేడీ ఓరియెంటెడ్ డ్రామాకి రతన్ రిషి దర్శకుడు. వన్ సర్కిల్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రంలో ముఖ్యమంత్రి లక్ష్మీప్రణతిగా సీనియర్ నటి రమ్యకృష్ణ కీలకపాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూట్‌లో ఆమె జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. నిజజీవిత పాత్రల స్ఫూర్తితో, వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్న ఫిక్షనల్ స్టోరీ ఇదని, సమాజంతో ముడిపడ్డ ఓ ఆసక్తికరమైన ప్రేమకథను ఇందులో చూస్తారని మేకర్స్ తెలిపారు. రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో సాయికుమార్, తనికెళ్ల భరణి, అజయ్‌ఘోష్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: బాల ఎన్. సరస్వతి, సంగీతం: భరత్ ఎం

Published and Owned by Katta Hima Pavani Published 19-8-35A,6th Lane, Old Raja Rajeshwaripeta, Vijayawada, Krishna, Andhrapradesh-520001 Printed at Neti Darshini Publications H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505, Editor: Katta Hima Pavani, PRGI NO: APTEL/26/A5450